


TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 152 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 07 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## ట్రంప్, కమలా హారిస్

### ఏ ఏ రాష్ట్రాల్లో గెలిచారంటే...!



- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ జయభేరి
- కమలా హారిస్ పై నెగ్గిన ట్రంప్
- 277 ఎలక్టోరల్ ఓట్లు సాధించిన ట్రంప్

2



కుల గణన.. సీఎం ట్వీట్ వైరల్.. దేశ సామాజిక

## ముఖచిత్రాన్ని మార్చే సాహసం..

శాసనసభ / హైదరాబాద్ : కుల గణన.. దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విటర్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ ప్రారంభమైందని తెలిపారు.

- రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందం వ్యక్తం చేశారు
- ఈ సర్వే కోసం 75 ప్రశ్నల ఫార్మాట్‌ను సిద్ధం చేశారు.
- ఈ సర్వేలో ప్రజల సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ వివరాలను సేకరించనున్నారు

మిగతా »»2లో

స్వయం సహాయక సంఘాలకు గుడ్‌న్యూస్..

## ఏకంగా 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు



2

- ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో భట్టివిక్రమార్క సమావేశం
- హైడ్రాపై ఆందోళన అవసరం లేదని స్పష్టీకరణ
- స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వాలని సూచన

శాసనసభ / హైదరాబాద్ : బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని..హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం...

## రూ.1000 కోట్ల పెట్టుబడులు, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యం



2

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- మీడియాకు వివరాలు తెలిపిన మంత్రి పార్థసారథి
- వరల్డ్ డ్రోన్ డెస్టినేషన్ గా ఏపీ,డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు
- రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యంగా చర్యలు

## నెలకు 3వేలు.. ఫ్రీ బస్ సహా

### 5 గ్యారంటీలు ప్రకటించిన రాహుల్





- నెలకు రూ.3 వేలు,ఉచిత బస్సు
- నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4,000
- నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్
- నవంబరు 23న ఫలితాలు

మిగతా »»2లో

## కంగ్రాట్స్ మై ఫ్రెండ్:

## ట్రంప్‌నకు మోదీ అభినందనలు

ఢిల్లీ / శాసనసభ : అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపుగా ఖాయమైంది. ఆయన మెజార్టీ మార్క్‌కు అతి చేరువలో ఉన్నారు. ఈ సందర్భంగా ట్రంప్‌నకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.

మిగతా »»2లో



### మహారాష్ట్ర, జారండ్ ఎన్నికలు

## 558 కోట్లను సీజ్ చేసిన ఈసీ




ఢిల్లీ / శాసనసభ : త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మహారాష్ట్ర, జారండ్ రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు సిద్ధం చేసిన రూ. 558 కోట్ల విలువైన నగదు, ఉచితాలు, మద్యం, డ్రగ్స్, ఇతర విలువైన ఆభరణాలను ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకుంది.మహారాష్ట్ర నుంచి రూ. 280 కోట్లను, జారండ్ రాష్ట్రం నుంచి 158 కోట్లను ఎన్నికల అధికారులు, పోలీసులు సీజ్ చేశారు.

మిగతా »»2లో

## రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి..

### కానీ చేతలు గడప దాటడం లేదు



2

## నువ్వు ఎప్పుడు జైలుకు పోతావో చూస్కో..

### మంత్రి పొంగులేటికి కేటీఆర్ వార్నింగ్




2

## తెలంగాణ ఉద్యమ కారుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోసు పల్లి వీరేష్ కుమార్



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి ( నవంబర్ 06 ) :** తెలంగాణ ఉద్యమకారుల సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోసు పల్లి వీరేష్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ సంఘం చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బోసుపల్లి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో చురుగ్గా పని చేశామని,తెలంగాణ ఉద్యమ ం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల కోసం పనిచేసనందున రాష్ట్ర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు,నాకు మరింత బాధ్యత పెరిగిందని, నియమించిన నాయకులకు బోసు పల్లి వీరేష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## జాటోతు కమల అంతిమయాత్రలో దండెం రామిరెడ్డి

### జాటోతు కమల మృతి బాధాకరం.



**మంచాల, శాసనసభ న్యూస్ ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 6 :** మంచాల మండలం, బోడకొండ గ్రామానికి చెందిన దండెం రామ్ రెడ్డి ముఖ్య అనుచరుడు జటోత్ సాయి మాతృమూర్తి జటోత్ కమల అనారోగ్యంతో గత కొన్నిరోజులుగా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న దండెం రాంరెడ్డి కమల పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, అదేవిధంగా మాతృవియోగంతో దుఃఖంలో ఉన్న తన అనుచారుడికి ధైర్యాన్నిస్తూ చివరి వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## 24 శాతం సైబర్ నేరాలు పెరిగాయి: సీపీ సీ.వీ ఆనంద్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/శాసనసభ నవంబర్ 06 :** తెలంగాణలో ఈసారి 24 శాతం సైబర్ నేరాలు పెరిగాయని హైదరాబాద్ సీపీ సీ.వీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బాగా చదువుకున్న వారే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని చెప్పారు.36 రకాల సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయన్నారు.దాదాపు రూ.36 కోట్లను బాధితులకు తిరిగి ఇచ్చామని చెప్పారు.ఈ మధ్య డిజిటల్ అరెస్ట్లు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.

## మహారాష్ట్ర, జారండ్ ఎన్నికలు: 558 కోట్లను సీజ్ చేసిన ఈసీ

2019 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే ఈ స్వాధీనం చేసుకున్న మొత్తం 3.5 రేట్లు అధికం కావడం గమనార్హం. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్రలో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 103.61 కోట్లు కాగా, జారండ్ రాష్ట్రంలో సీజ్ చేసింది రూ. 18.76 కోట్లుగా ఉంది. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తాయని, ఆ ప్రయత్నాలను అడ్డుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులను ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. నిఘా పెంచి ఓటర్లను ప్రలోభపెట్టేవారిని అదుపులోకి తీసుకుంటున్నారు.రెండు రాష్ట్రాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో (మహారాష్ట్ర -91, జారండ్ -19) నిశితంగా నిఘా ఉంచారు. ఎలక్షన్ కమిషన్ cVIGIL యాప్ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను ఫ్లాగ్ చేయడానికి పౌరుల చేతుల్లో సమర్థవంతమైన సాధనంగా కూడా ఉంది. అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి నేటి వరకు 9681 ఫిర్యాదులను సీవిజిల్ యాప్ ద్వారా పరిష్కరించారు. cVigil అనేది యూజర్ ఫ్రెండ్లీ, సులభంగా ఆపరేట్ చేయగల అప్లికేషన్. ఇది అప్రమత్తమైన పౌరులను జిల్లా కంట్రోల్ రూమ్, రిటర్నింగ్ ఆఫీసర్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలతో కలుపుతుంది. ఈ యాప్‌ని ఉపయోగించడం ద్వారా, పౌరులు ఏదైనా ఎన్నికల సంబంధిత ఉల్లంఘనల సంఘటనలపై వెంటనే రిపోర్ట్ చేయవచ్చు. 100 నిమిషాల టైమ్‌లైన్‌లో చర్య తీసుకోవడం జరుగుతుంది.

## ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం... రూ.1000 కోట్ల పెట్టుబడులు, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యం

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం, మంత్రి పార్థసారథి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రూ.1000 కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా డ్రోన్ పాలసీకి రూపకల్పన చేసినట్టు తెలిపారు. డ్రోన్ రంగంలో రూ.3 వేల కోట్ల రాబడి సాధ్యమవుతుందని, 40 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ డ్రోన్ గమ్యస్థానంగా ఏపీ... డ్రోన్ హబ్ గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతామని మంత్రి పార్థసారథి వివరించారు. 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్ అండ్ డి ఫెసిలిటీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని... రాష్ట్రంలో 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఏపీలో 20 రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాలు నెలకొల్పుతామని, 25 వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తామని చెప్పారు. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యాసంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని మంత్రి వివరించారు. ఇక, 2014-18 మధ్య నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఆమోదం లభించిందని వెల్లడించారు. ఈ కేబినెట్ సమావేశంలోనే ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0ని కూడా ఆమోదించారని తెలిపారు. డేటా సెంటర్లు అనేది అతి పెద్ద మార్కెట్ గా ఉందని... ముంబయి, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో డేటా సెంటర్లు నెలకొల్పుతున్నారని... హైదరాబాద్ కంటే భూముల విలువ చౌకగా ఉన్నప్పటికీ పెట్టుబడిదారులు మన రాష్ట్రానికి రావడంలేదని మంత్రి పేర్కొన్నారు. ఈ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0కి ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు.

## అక్రమ డిప్యూటేషన్ పై లోకాయుక్త లో ఫిర్యాదు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 6 :** చింతపల్లి మండలం ప్రాథమికోన్నత పాఠశాల నెల్వలపల్లి నుండి జరిగిన టీచర్ పని సర్దుబాటుపై తెలంగాణ లోకాయుక్త లో ఫిర్యాదు చేసినట్టుగా నెల్వలపల్లి గ్రామస్తులు తెలిపారు. ఎటువంటి ఉత్తర్వులు లేకుండా టీచర్ ను పోలేపల్లి రామ్ నగర్ పాఠశాలకు ఎలా పంపుతారని పలుమార్లు అధికార్లను అడిగినా స్పందన లేదని, మండల స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా అధికార్లు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.జిల్లా విద్యా శాఖాధికారి పై ,అక్రమ పని సర్దుబాటుపై వెళ్లిన టీచర్ పై ఉత్తర్వులు లేకుండా టీచర్ను జాయిన్ చేసుకున్న పోలేపల్లీ రామ్ నగర్ పాఠశాల హెడ్మాస్టర్ పై ఫిర్యాదు చేసినట్టుగా ఒక ప్రకటనలో గ్రామస్తులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే అని చెప్పారు.ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో గొడ్డటి మధు, పొలగోని వినోద్, గజ్జల వెంకట్ రెడ్డి, నల్లగాసు వెంకటయ్య, తుల్ల రామకృష్ణ, నక్క లక్ష్మయ్య, మాడేం శ్రీను ఉన్నారు.

## అమెరికా ఎన్నికల్లో ట్రంప్, కమలా హారిస్ ఏ ఏ రాష్ట్రాల్లో గెలిచారంటే...!

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించడం తెలిసిందే.డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ పై ఆయన గెలుపొందారు.మ్యాజిక్ ఫిగర్ 270ని దాటడంతో ట్రంప్ గెలుపు ఖరారైంది. కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లో (ఇరు పార్టీలకు సమాన బలం ఉండే రాష్ట్రాలు) ట్రంప్ దే పైచేయి అయింది. ట్రంప్ కు 277 ఎలక్టోరల్ ఓట్లు రాగా,కమలా హారిస్ 224 ఓట్లు సాధించారు. కాగా, ట్రంప్ ఇంకా మరో మూడు రాష్ట్రాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

ట్రంప్ ఏయే రాష్ట్రాల్లో గెలిచారంటే...

టెక్సాస్ (40)
అలబాయా (9)
ఆర్కాన్సాస్ (6)
ఫ్లోరిడా (30)
ఒహాయో (17)
ఇండియానా (11)
నార్త్ కరోలినా (16)
సౌత్ కరోలినా (9)
కెంటకీ (8)
లూసియానా (8)
ఒక్లహామా (7)
మిసిసిపీ (6)
నార్త్ డకోటా (3)
సౌత్ డకోటా (3)
నెబ్రాస్కా (4)
విస్కాన్సిన్ (10)
వెస్ట్ వర్జీనియా (4)
టెన్నెసీ (11)
వ్యోమింగ్ (3)
మిస్సోరీ (10)
యుటా (6)
మోంటానా (4)
కాన్సాస్ (6)
అయోవా (6)
ఇడాహో (4)
మైన్ (1)

కమలా హారిస్ గెలిచిన రాష్ట్రాలు...

కనెక్టికట్ (7)
ఇల్లినాయ్ (19)
డెలావేర్ (3)
మసాచుసెట్స్ (11)
మేరీల్యాండ్ (10)
న్యూయార్క్ (28)
రోడ్ ఐలాండ్ (4)
కొలరాడో (10)
వెర్మాంట్ (3)
న్యూజెర్సీ (14)
డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా (3)
మైన్ (1)
కాలిఫోర్నియా (54)
వాషింగ్టన్ (12)
న్యూ మెక్సికో (5)
ఒరెగాన్ (8)
హవాయి (4)
వర్జీనియా (13)
న్యూ హాంప్ షైర్ (4)
మిన్నెసోటా (10)

## కుల గణన.. దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసం..

ఈ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంపై రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. దీనిపై సీఎం.. ఆకాశం -భూమి ఏకమై, అవకాశాల్లో సమానత్వం,అణగారిన వర్గాల సామాజిక న్యాయం కోసం చేస్తోన్న యజ్ఞం ఇదని తెలిపారు. అలాగే నేడు తెలంగాణ గడ్డ పై మొదలై.. రేపు రాహుల్ సారథ్యంలో దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసం ఇది అని వ్యాఖ్యానించారు.కాగా.. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల పేర్లు కోడ్ రూపంలో సేకరించబడతాయి. ఇంటి జాబితాలో వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా నమోదు చేయబడ్డాయి. ప్రతి ఇంటికి ఒక స్టిక్కర్ జతచేయబడుతుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేటి (బుధవారం) నుంచి శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయనున్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, విద్య, ఉద్యోగ,ఆర్థిక,రాజకీయవివరాలను సేకరించనున్నారు. ఈ సర్వే కోసం 75 ప్రశ్నల ఫార్మాట్‌ను సిద్ధం చేశారు.ఈ ప్రశ్నలు రెండు భాగాలుగా ఉంటాయి. కాగా..8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. మరోవైపు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలో సమగ్ర కుటుంబ సర్వేను ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాకు సంబంధించి శంకరపల్లి లో ప్రారంభించడం జరిగిందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం ప్రతి వ్యక్తి ఆర్థికంగా,సామాజికంగా, విద్యాపరంగా, కుల పరంగా పూర్తి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. ఈ యొక్క సర్వే ఈనెల 30 తారీకు వరకు కొనసాగుతుంది సర్వే చేసిన ఇనుమురెటర్ పూర్తి సమాచారాన్ని మీ ఇంటి గోడకు అతికించడం జరుగుతుంది.ఏమైనా తప్పులు ఉంటే దగ్గరలోని ఎమ్మార్వో కు కాని, ఆర్డీవో కు కాని, లేదా కలెక్టర్‌కు కాని సమాచారమించి తప్పులు దొరకకుండా సరి చేసుకోవాల్సింది ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు అధికారులకు సమగ్ర సమాచారం ఇవ్వలన్నారు, ఈ సమాచారం ప్రభుత్వానికి మరిన్ని పథకాలను ప్రవేశపెట్టడానికి ఉపయోగపడుతుందని అన్నారు. 150 ఇండ్లకు గాను ఒక ఇనుమురెటర్ ను నియమించి వారుప్రతి ఇంటి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు.ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావొద్దు, ప్రజలకు ప్రస్తుతం అందుతున్న పథకాలు కొనసాగుతాయి, రద్దు చేస్తారనే మాటలు నమ్మొద్దు అని సూచించారు. విజయవంతం చేయడానికి సహకరించాలని ఆయన కోరారు.

## రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు గడప దాటడం లేదు

సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు గడప దాటడం లేదు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పి, సకాలంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతుల వడ్లు దళారుల పాలయ్యాయి. ఇది రైతు ప్రభుత్వం కాదు, రాబందు ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.రాఘవపూర్ గ్రామంలో 4-5 వేల క్వింటాళ్ల వడ్లు ఇప్పటికే స్థానిక రైస్ మిల్లులకు, మధ్య దళారులకు అమ్ముకున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. అబ్దుల దేవయ్య అనే రైతు 92 క్వింటాళ్ల వడ్లు కల్లంలో పోసి నెల రోజులు ఎదురు చూసి రూ. 1900కు అమ్ముకున్నాడు. అంటే క్వింటాల్‌కి రూ. 420 నష్టం. కాంగ్రెస్ ఇస్తానన్నా బోనస్‌తో కలిపితే రూ. 81,000 ఈ ప్రభుత్వం యొక్క చేతగానితనం వల్ల నష్టం జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో మాటలు చెప్పారు కనీసం ఒక్క మంత్రి అయినా వడ్ల కల్లాలకు పోయి ఏంటి పరిస్థితి అని చూస్తున్నారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.బోనస్ ఇవ్వకుండా, వడ్లను కొనకుండా రైతులను అన్ని విధాలుగా నష్టం చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్. ఇది రైతు ప్రభుత్వం కాదు రాబందు ప్రభుత్వం. రైతుల ఉసురు పోసుకుంటున్నావు, కన్నీళ్లు పెట్టిస్తున్నావు. వడ్లు కొంటాడో కొనడో, కొంటే డబ్బులు వస్తాయో రావో అనే భయం రైతులకు పట్టుకుంది. మొదట రైతుల్లో ఆత్మవిశ్వాసం పెంచు, తక్షణమే 48 గంటల్లో కొన్న వడ్లకు డబ్బులు చెలించి రైతులకు కొంత ఊరటనివ్వు అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు.కలుపు కాకముందే రైతు బంధు పైసలు ఇచ్చేది కేసీఆర్, సకాలంలో ఎరువులందించి పంట కొయ్యకముందే గన్నీబ్యాగులు తెచ్చి మిల్లులకు టై అప్ చేసి పంటను కొనేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. రేవంత్ వచ్చాక రైతు బంధు ఎగబెట్టిండు, బోనస్ బోగస్ చేసిండు, వడ్లు కొనే దిక్కులేని పరిస్థితి చేసిండు. రెండు లక్షలు రుణమాఫీ అన్నాడు రాఘవపూర్‌లో సగం మందికి మాఫీనే కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు 30 శాతం వడ్లు రైతులు దళారులకు అమ్ముకున్నారు. ఇప్పటికైనా మిల్లులకు టై అప్ చేసి మద్దతు ధరకి వడ్లు కొనాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. వానాకాలం, యాసంగి పంటలకు గాను ప్రభుత్వం రైతులకు బాకీపడ్డ రైతు బంధు 7500ం7500 మొత్తం 15 వేలు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నం. రుణమాఫీ పైన నీ ఒట్లకు మొక్కాలే. రేవంత్ రెడ్డి గవర్నమెంట్ లో రెండే మంచిగా ఉంటాయి ఒకటి ఒట్లు రెండు తిట్లు. ఎవరైనా ఏదైనా అడిగితే తిట్టుడు పెడుతాడు నమ్మతులేరు అనుకో దేవుని మీద ఒట్లు పెడుతాడు. పంద్రాగష్టు వరకు రుణమాఫీ చేస్తా అని కనిపించిన ప్రతి దేవుని మీద ఒట్టు పెట్టిండు, ఓట్లు డబ్బాలు వేసుకున్నాక మోసం చేసాడని హరీశ్‌రావు మండిపడ్డారు.

( మొదటి పేజీ తరువాయి )

## కంగ్రాట్స్ మై ఫ్రెండ్: ట్రంప్‌నకు మోదీ అభినందనలు

కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.”చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ నకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్టుగా.. భారత్-యూఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచ శాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం” అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు.ఇదిలా ఉంటే.. ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో విజయానికి అతి సమీపంలో ఉన్నారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. “ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను” అని అన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు గుడ్‌న్యూస్..ఏకంగా 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు

జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు.స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. “కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నెలకు 3వేలు.. ఫ్రీ బస్ సహా 5 గ్యారంటీలు ప్రకటించిన రాహుల్

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఐదు గ్యారంటీలను ప్రకటించింది. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్‌గాంధీచే ఈ వాగ్దానాలను ప్రకటింపజేశారు.భాగ్యలక్ష్మీ పేరుతో మహిళలకు నెలకు రూ.3 వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. వీటితో పాటు రూ. 3 లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ, రూ. 15 లక్షల వరకు కుటుంబ ఆరోగ్య బీమా, కుల గణన, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామంటూ ఐదు హామీల పథకాన్ని ప్రకటించారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4,000 వరకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ముంబైలో ప్రజలనుద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. “ఇది భావజాల యుద్ధం, ఒక వైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉన్నాయి. మరోవైపు భారతదేశ కూటమి ఉంది. ఇంకో వైపు అంబేద్కర్ రాజ్యాంగం, సమానత్వం ఉంది. మరియు మొహబ్బత్ (ప్రేమ) మరియు గౌరవం, మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి.” అని రాహుల్ వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ మిత్రపక్షమైన శివసేన (యూబీటీ) మంగళవారం సొంతంగా ఐదు హామీలను ప్రకటించింది. “ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లలకు ఉచిత విద్య, మగపిల్లలకు కూడా ఉచిత విద్య అందిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు ఉన్నత విద్యను ఉచితంగా అందజేస్తోంది. అబ్బాయిలు చేసిన నేరమేంటి?.. వారికి కూడా అదే విధంగా అందజేస్తాం.” అని ఉద్ధవ్ ఠాక్రే అన్నారు.బుధవారం అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ కూడా మ్యానిఫెస్టో విడుదల చేసింది. అనేక హామీలను ప్రకటించింది. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

## నువ్వు ఎప్పుడు జైలుకు పోతావో చూస్కో.. మంత్రి పొంగులేటికి కేటీఆర్ వార్నింగ్

వాడు అరెస్టు అయితడు.. వీడు అరెస్టు అయితడు అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు.. అసలు నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఇవాళ మీడియాతో మాట్లాడారు.వీడు జైలుకు పోతడు.. వాడు జైలుకు పోతడు అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు పోతావో చూస్కో.. నువ్వు హోం మంత్రివా.. డీజీపీవా.. నువ్వు ఎవడు.. ఎవరు అరెస్టు అయితరు.. ఎప్పుడు అరెస్టు అయితరు అని చెప్పడానికి..? నువ్వు, నీ ముఖ్యమంత్రి కేక్ కోసుకుని తిన్నట్టు కోసుకొని తినండి. రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి చేయండి. నీ కుటుంబ కంపెనీకి వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి దండుకో. కానీ జైలుకు మాత్రం వేరేవాళ్లు వెళ్లాలి. ఇదేనా నీ నీతి.. నీ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి..? అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారు. రేవంత్ రెడ్డి, మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమృత్ టెండర్లను కూడా పొంగులేటి కంపెనీకి ఇచ్చారు. రాఘవ కంపెనీని కూడా గతంలో రేవంత్ రెడ్డి తిట్టాడు. ఇప్పుడు మాత్రం ఆ కంపెనీకి పనులు ఇస్తున్నాడు. మూసీని కూడా టెండర్లు కాకముందే మేఘాకు ఇవ్వాలని అన్ని ఏర్పాట్లు చేసేశారని కేటీఆర్ తెలిపారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై ఇప్పటి వరకు ఎందుకు బీజేపీ మాట్లాడటం లేదు. అదానీతో మీ సంబంధాలు ఏ విధంగా బలపడుతున్నాయో మాకు తెలుసు. మీ కుంభకోణాలను బయటపెడుతున్నందుకు మమ్మల్ని ఇబ్బంది పెట్టే పని చేస్తారు. అయిన సరే ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఈడీ దాడులపై ఇప్పటి వరకు స్పందించకపోవటం అంటే బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయ్యిందన్నది స్పష్టంగా తెలిసిపోతుంది. ఎవ్వరు, ఎప్పుడు అరెస్ట్ అవుతారో మంత్రి చెబుతాడా..? వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా%ౌ%సర్కస్ నడుపుతున్నారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

శాసనసభ

గురువారం 07 నవంబర్ - 2024

## డ్రైవింగ్ లైసెన్సుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



శాసనసభ / న్యూఢిల్లీ : డ్రైవింగ్ లైసెన్సులకు సంబంధించి సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం కీలకమైన తీర్పు ఇచ్చింది. లైట్ మోటారు వెహికల్(ఎల్ఎంవీ) డ్రైవింగ్ లైసెన్సు తోనే 7500 కిలోల లోపు బరువున్న ట్రాన్స్ పోర్టు వాహనాలను కూడా నడపవచ్చని స్పష్టమైన తీర్పిచ్చింది.ఎల్ఎంవీ వాహనాలంటే కార్లు, జీపులు మాత్రమే. అంతకుమించిన వాహనాలు అంటే మినీ ట్రక్కులు, మినీ బస్సులు, మినీ గూడ్స్ వాహనాలను నడిపేందుకు ఇప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాన్స్ పోర్టు డిపార్టుమెంటు అధికారులు అంటే మోటార్ వెహికల్ ఇన్వెస్పెక్టర్లు లేదా పోలీసులు రోడ్డుమీద ఎక్కడబడితే అక్కడ వాహనాలను నిలిపేసి లైసెన్సులను చెక్ చేస్తున్న విషయం తెలిసిందే.కార్లు, జీపుల్లాంటి ఫోర్ వీలర్లు నడిపేందుకు తీసుకున్న లైసెన్సులతోనే పైన చెప్పిన మినీ వాహనాలను నడుపుతుంటే రవాణాశాఖ, పోలీసు అధికారులు భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తున్నారు. నిజానికి ఫోర్ వీలర్ వాహనాలను నడపటానికి మినీ వాహనాలను నడపటానికి పెద్దగా తేడా ఏమీ ఉండదు. ఇదే సమయంలో హెవీ వెహికల్స్ అంటే పెద్ద పెద్ద బస్సులు, లారీలు, ట్రక్కులు నడపకూడదనే స్పష్టమైన నిబంధనలున్నాయి. అయితే కొంతమంది లైట్ మోటారు వాహనాల డ్రైవింగ్ కు తీసుకున్న లైసెన్సులతోనే హెవీ వెహికల్స్ నడిపిస్తు ప్రమాదాలకు కారణమవుతున్న ఘటనలున్నాయి. లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సులతో మినీ వాహనాలను నడపటానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. ఈ రెండు రకాల వాహనాలు నడపటంలో పెద్దగా తేడా కూడా ఏమీ ఉండదు.అయినా సరే రవాణాశాఖ, పోలీసు అధికారులు మాత్రం పట్టుకుంటే భారీ జరిమానాలు విధిస్తున్నారు. ఈ విషయంపైనే తాజాగా సుప్రింకోర్టు తీర్పిచ్చింది. చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ హృషీకేస్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిథాల్, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారించిన కేసులోనే పై తీర్పిచ్చింది. 7500 కిలోలలోపు బరువున్న వాహనాలను నడిపేందుకు డ్రైవర్లకు ప్రత్యేకమైన లైసెన్సు తీసుకోవాల్సిన అవసరంలేదని స్పష్టంగా చెప్పింది. లైట్ మోటారు వాహనాల డ్రైవింగ్ లైసెన్సులతోనే కొందరు రవాణా వాహనాలను నడపటం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్న ఆరోపణలను ధర్మాసనం కొట్టేసింది. ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని చెప్పింది. ఆరోపణలకు ఆధారంగా ఎలాంటి డేటా కూడా లేదన్నది. సుప్రింకోర్టు తాజా తీర్పు కొన్ని వేలమంది డ్రైవర్లకు ఊరటనిస్తుంది అనటంలో సందేహంలేదు. అయితే సుప్రికోర్టు తాజా తీర్పును రవాణాశాఖ, పోలీసు అధికారులు పట్టించుకుంటారా ? అన్నది చూడాలి.

## రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ



శాసనసభ / హైదరాబాద్ : రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి భేటీ అయ్యారు. సీఎంతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, గుత్తా అమిత్ రెడ్డి ఉన్నారు.రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే తీరును గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రక్రియకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు తెలిపారు. ఈ సర్వే విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందని సీఎం పేర్కొన్నారు. 2025లో చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను సీఎం కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## రాహుల్ గాంధీ కులం ఇదే..బీజేపీకి వీహెచ్ కౌంటర్



శాసనసభ / హైదరాబాద్ : బీజేపీ నేతల మాటలకు మాజీ ఎంపీ కౌంటర్ ఇచ్చారు. రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతం అని బీజేపీ నేతలు అంటున్నారని.. రాహుల్ గాంధీది బ్రాహ్మణ కుటుంబమని మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతురావు అన్నారు.రాహుల్ గాంధీ కులగణన చేసి దేశంలోని అన్ని కులాలకు న్యాయం చేయాలని చూస్తుంటే.. ప్రధాని మోడీ మాత్రం కులాల మధ్య రాహుల్ గాంధీ చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. 1931 లో కులగణన అయిందని.. తర్వాత కులగణనను ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. ఇపుడు రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని భావిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 50% సీలింగ్ ఎత్తేస్తా అని రాహుల్ గాంధీ అన్నారని.. రాహుల్ గాంధీ మాటలకు శరత్ పవార్ కూడా మద్దతు పలికారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆలోచనలను అమలు చేయాలని చూస్తున్నారన్నారు. తెలంగాణలో హిందు దేవుళ్ళ విగ్రహాలు కూల్చి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. పోలీసులు విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## పురుషులు! ఈ సమస్యలను లైట్ గా తీసుకోకండి..

# ఇది క్యాన్సర్ సంకేతం కావచ్చు

పురుషులలో క్యాన్సర్ లక్షణాలు: గుండె సమస్యలతో పాటు, ప్రపంచవ్యాప్తంగా చాలా మంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.మరియు ACS జర్నల్ అంచనాల ప్రకారం, ప్రతి 5 మంది పురుషులలో 1 మందికి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.నిజానికి ప్రాణాలను తీసే ఈ ప్రాణాంతక వ్యాధి పురుషుల్లో రోజురోజుకూ పెరుగుతోంది.క్యాన్సర్ బారిన పడే అవకాశం మహిళల కంటే పురుషులకే ఎక్కువగా ఉంటుందని వైద్యులు కూడా చెబుతున్నారు. పురుషులతో సమానంగా మహిళలు ధూమపానం, మద్యం సేవిస్తున్నప్పటికీ పురుషుల్లో క్యాన్సర్‌ల సంఖ్య పెరుగుతోంది.కొత్త గణాంకాల ప్రకారం, పురుషులలో మొత్తం క్యాన్సర్ నిర్ధారణల సంఖ్య 2022లో 167,917 నుండి 180,877కి పెరుగుతుంది. పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్ సంభవం పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. అయితే, క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స చేస్తే, దానిని నయం చేయవచ్చు. పురుషులు ఎప్పుడూ విస్మరించకూడని కొన్ని క్యాన్సర్ లక్షణాలు క్రింద ఉన్నాయి. మీరు ఈ లక్షణాలను గమనించినట్లయితే, వెంటనే పరీక్ష మరియు చికిత్స కోసం వైద్యుడిని సంప్రదించండి. ఆ సంకేతాలను ఇప్పుడు చూద్దాం.

**టాయిలెట్ అలవాట్లలో మార్పులు**

మీరు అకస్మాత్తుగా తరచుగా మూత్రవిసర్జనకు వెళుతున్నారా లేదా మూత్రవిసర్జన, మలవిసర్జన సమయంలో నొప్పిగా ఉన్నారా? అలా అయితే, మీకు మూత్రాశయం లేదా ప్రోస్టేట్ క్యాన్సర్ ఉండవచ్చు. అలాగే మలమూత్రంలో రక్తం, మలబద్ధకం, విరేచనాలు అయితే తేలికగా తీసుకోకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి.

**అజీర్ణం**

మీరు గొంతు లేదా ఛాతీ ప్రాంతంలో తీవ్రమైన చికాకుతో నొప్పిని అనుభవిస్తే, దానిని విస్మరించవద్దు. చాలా మంది దీనిని స్పైసీ ఫుడ్స్ తినడం వల్ల కావచ్చునని తేలిగ్గా తీసుకుంటారు. కానీ మీరు ఏం తిన్నా, మింగడంలో ఇబ్బంది ఎదురైతే, ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఇది అన్నవాహిక, గొంతు లేదా కడుపుకు సంబంధించిన క్యాన్సర్ లక్షణం కావచ్చు.

**నోటిలో మార్పులు**



ధూమపానం, మద్యం సేవించే వారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈ అలవాటు ఉన్నవారికి నోటి సంబంధిత క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మీరు కూడా నోటిలో తెల్లటి మచ్చలు లేదా నాలుకపై తెల్లటి మచ్చలు, నోటి పుండ్లు, నాలుకపై పుండ్లు, పెదవులు మరియు బుగ్గలపై పుండ్లు, రక్తస్రావం, తిమ్మిరి మొదలైన వాటిని అనుభవిస్తే, ఇది నోటి క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతం కావచ్చు. ఒక వైద్యుడు చాలా ప్రారంభంలో చికిత్స మరియు నయం చేయవచ్చు.

**వివరించలేని బరువు తగ్గడం**

వయసు పెరిగే కొద్దీ శరీర బరువును అదుపులో ఉంచుకోవడం సాధారణంగా కష్టం. కారణం లేకుండా ఒకరి శరీర బరువు తగ్గడం ప్రారంభిస్తే, దాని గురించి సంతోషించకండి మరియు వెంటనే శరీరాన్ని తనిఖీ చేయండి. ఎందుకంటే ఆకస్మికంగా బరువు తగ్గడం క్యాన్సర్ సంకేతం.

**అసాధారణ కణితులు**

శరీరంలోని ఏ భాగంలోనైనా ట్యూమర్లు వచ్చినా తేలిగ్గా తీసుకోకూడదు. మీకు ఇలాంటి గడ్డలు కనిపిస్తే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించి అది ఏమిటో తనిఖీ చేయాలి. దాడి చేస్తే, కణితులు క్యాన్సర్ కణితులుగా మారవచ్చు మరియు పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు.అది కూడా పురుషులు తమ వృషణాలలో అసాధారణ గడ్డలు పెరగడం గమనించినట్లయితే,ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.అటువంటి గడ్డ వృషణ క్యాన్సర్ సంకేతం కావచ్చు. కాబట్టి పురుషులు వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యంపై అదనపు శ్రద్ధ వహిస్తే క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స చేసి నయం చేయవచ్చు.

## గృహ సౌందర్యాన్ని, అదృష్టాన్ని తెచ్చే మనీ ప్లాంట్స్ ఇవే.. ఎన్ని రకాలు ఉన్నాయో తెలుసా?



మనీ ప్లాంట్స్ అనేవి అందమైన గృహసౌందర్య మొక్కలు మాత్రమే కాకుండా, వాస్తు ప్రకారం అదృష్టాన్ని కూడా తీసుకువస్తాయని విశ్వసిస్తారు. మనీ ప్లాంట్ రకాలు ప్రధానంగా ఆకుల ఆకారాలు, రంగులు , పెరుగుదల శైలిలో విభిన్నంగా ఉంటాయి. వేరువేరు రకాల మనీ ప్లాంట్స్, వివిధ వాతావరణాల్లో సులభంగా పెరుగుతాయి. ఈ మొక్కలు ఇంటికి తేలికగా ప్రాణవాయువును కూడా అందిస్తాయి. గాలిలోని విషవాయువులను శుద్ధి చేస్తుంది. ముఖ్యంగా ఫార్మాల్డిహైడ్ వంటి రసాయనాలను తొలగించడంలో ఇది చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పచ్చదనం చూడటం మన మనసును ప్రశాంతంగా చేస్తుంది. ఇంటిలో మనీ ప్లాంట్ ఉండటం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.

**1. పోటోస్ (Pothos)**

ఇది సాధారణంగా "డెవిల్స్ ఐవీ" అని కూడా పిలుస్తారు. పోటోస్ మొక్కలు వివిధ ఆకృతుల మరియు రంగుల ఆకులతో అందంగా కనిపిస్తాయి. వీటిలో గోల్డెన్ పోటోస్, మార్బుల్ క్వీన్, జేడ్ పోటోస్ వంటి రకాలు ఉన్నాయి. పోటోస్ మొక్కలు తక్కువ కాంతిలో కూడా సులభంగా పెరుగుతాయి.

**2. గోల్డెన్ మనీ ప్లాంట్ (Golden Money Plant)**

ఇది ఆకుల మీద పసుపు రంగు గీతలు కలిగి ఉంటుంది. ఈ రకం మనీ ప్లాంట్ ఎక్కువ వెలుతురు లేకుండా కూడా పెరగగలదు. ఇది ఇంట్లో మంచి ప్రాణవాయువు విడుదల చేయడానికి , గాలి కాలుష్యాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

**3.మార్బుల్ క్వీన్ మనీ ప్లాంట్ (Marble Queen Money Plant)**

మార్బుల్ క్వీన్ మనీ ప్లాంట్, సుగంధభరిత తెలుపు రంగు ఆకులతో అందంగా ఉంటుంది. దీని ఆకులు తెలుపు మరియు ఆకుపచ్చ రంగుల్లో మెరుస్తుంటాయి. ఇది ఎక్కువ కాంతి ఉండే ప్రదేశాల్లో మెరుగ్గా పెరుగుతుంది మరియు ఇంటికి అందాన్ని పెంచుతుంది.

**4. నియన్ మనీ ప్లాంట్ (Neon Money Plant)**

నియన్ మనీ ప్లాంట్ దాని ప్రత్యేకమైన లేత పచ్చ రంగుతో ప్రసిద్ధి చెందింది. ఈ రకం పచ్చని ప్రకాశవంతమైన ఆకులతో ఇంటికి శుభకారకంగా, శుభ్రంగా కనిపిస్తుంది. ఇది తక్కువ కాంతిలోనూ పెరుగుతుంది, కాబట్టి గదులలో, ఆఫీసులలో ఉంచడానికి అనువుగా ఉంటుంది.

**5. సాటిన్ మనీ ప్లాంట్ (Satin Money Plant)**

ఈ రకం మొక్క ఆకుపచ్చ, వెండి రంగు కలయికలో ఉంటాయి. సాటిన్ పోటోస్ ఆకులు మెత్తగా ఉంటాయి. ఇది ఒక అందమైన ఆకర్షణీయ మొక్కగా కనిపిస్తుంది. దీని ఆకులు వెండి గీతలు కలిగి ఉంటాయి, కాబట్టి దీనిని ఇంట్లో లేదా కార్యాలయంలో మంచి ప్రదేశంలో ఉంచడం ద్వారా సౌందర్యాన్ని పెంచుతుంది.

**6. చైనా మనీ ప్లాంట్ (Chinese Money Plant)**

పైలియా పెపెరోమియాడ్స్ అని పిలువబడే ఈ మనీ ప్లాంట్ చిన్న చుట్టు ముద్దులుగా ఉండే ఆకులతో కనిపిస్తుంది. ఈ మొక్కలు ఇంట్లో మంచి అదృష్టం తీసుకురావడం కోసం ఉంచుతారు. దీన్ని ఎక్కువ కాంతి ఉన్న ప్రదేశంలో ఉంచడం వల్ల మెరుగ్గా పెరుగుతుంది.

**7. మాన్‌స్టెరా మనీ ప్లాంట్ (Monstera Money Plant)**

మాన్‌స్టెరా గొప్ప ఆకులు మరియు ఆకృతులతో ప్రసిద్ధి చెందింది. ఈ మొక్క ఆకులు పెద్దవిగా ఉండి, గదికి సజీవమైన అందాన్ని ఇస్తాయి. ఎక్కువ కాంతి ఉండే ప్రదేశంలో ఉంచడం వల్ల మెరుగ్గా ఎదుగుతుంది.మనీ ప్లాంట్ రకాలు వివిధ ఆకారాలు, రంగులతో అందంగా ఉంటాయి. వీటిని ఇంట్లో ఉంచడం ద్వారా శుభకారక శక్తి, ఆహ్లాదకరమైన వాతావరణం పొందవచ్చు. అయితే ఈ మనీ ప్లాంట్ తినదగినది కాదు. దీని ఆకులు విషపూరితమైనవి. కాబట్టి చిన్న పిల్లలు లేదా పెంపుడు జంతువులు దీనిని తినకుండా జాగ్రత్త వహించాలి.

## 'ఠాగూర్' సీన్ రిపీట్.. మృతదేహానికి రోజంతా ట్రీట్‌మెంట్!

## రూ.4లక్షలు కట్టాలంటూ డిమాండ్




శాసనసభ / హైదరాబాద్ : చిరంజీవి 'ఠాగూర్' మువీలో ఆస్పత్రి సీన్ గుర్తుందా? అందులో అవినీతికి అలవాటు పడ్డ డాక్టర్లు.. డెడ్ బాడీకి ట్రీట్‌మెంట్ చేస్తారు.ఆనక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు లక్షల డబ్బు డిమాండ్ చేస్తారు. డెడ్ బాడీ కావాలంటే పూర్తి డబ్బు కట్టాల్సిందేనని ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతారు. సరిగ్గా అలాంటి సంఘటనే హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. జడలు విప్పుకున్న దెయ్యంలా ఆ ఆస్పత్రిలో అవినీతి విలయతాండవం చేస్తుంది. అనారోగ్యంతో మరణించిన జూనియర్ డాక్టర్ మృతదేహంతో శ్మశానంలో రాబందుల్లా చుట్టుముట్టారు. అనంతరం కుటంబ సభ్యులకు ఆ డెడ్ బాడీ ఇచ్చేందుకు లక్షల్లో బేరసారాలు చేశారు. ఈ అమానవీయ ఘటన హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఉన్న మెడికోవర్ హాస్పిటల్‌లో వెలుగులోకి వచ్చింది.నాగప్రియ అనే జూనియర్ డాక్టర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఉన్న మెడికోవర్ హాస్పిటల్‌కి వచ్చారు. అయితే అక్కడ ఆమె వైద్యం చేస్తున్న క్రమంలో కుటుంబ సభ్యులను వెంటనే రూ.3 లక్షలు కట్టాలని, డబ్బు కడితేనే ట్రీట్‌మెంట్ చేస్తామని వైద్యులు తెలిపారు. దీంతో నాగప్రియ తల్లిదండ్రులు ఈ రోజు ఉదయం రూ.3 లక్షలు కట్టారు. అయితే కాసేపటికే నాగప్రియ చనిపోయిందంటూ వైద్యులు తెలిపారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం ఏమాత్రం కనికరం కూడా లేకుండా, మృత దేహంతో కూడా బేరసారాలకు దిగారు. నాగప్రియ డెబ్ బాడీ కావాలంటే రూ.4 లక్షలు కట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇప్పటికే రూ. 3 లక్షలు చెల్లించామని మృతదేహాన్ని అప్పగించాలని మృతురాలి కుటుంబ సభ్యులు కళ్లావేళ్లాపడ్డా.. ఆసుపత్రి యాజమాన్యం కనికరించలేదు. డబ్బు కట్టేంత వరకు మృతదేహాన్ని ఇచ్చేది లేదని తెగేసి చెప్పారు. దీంతో నాగప్రియ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతూ స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో తమ గోడు చెప్పుకుని బావురుమన్నారు. అరికెపూడి గాంధీ కాల్ చేసిన ఆసుపత్రి యాజమాన్యంలో తీరు మారలేదు.డబ్బు కట్టేంత వరకూ తమ బిడ్డ మృతి చెందిన విషయం చెప్పలేదని, డబ్బు తెచ్చేంత వరకూ నాగప్రియకు వైద్యం ఆపేయడం వలనే చనిపోయిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెడికోవర్ హాస్పిటల్ వద్ద బంధువులు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. నాగప్రియ నిన్న రాత్రే చనిపోయిందని, డబ్బు కోసం ఆ వార్త చెప్పకుండా ఈ రోజు ఉదయం డబ్బు కట్టిన తర్వాత చెప్పడంపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న మెడికవర్ హాస్పిటల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆస్పత్రి వద్ద నిరసన కొనసాగుతుంది.

## విభజించి పాలించే మనస్తత్వం ఉన్న పార్టీ బీజేపీ.. కొండా సురేఖ ఘాటు వ్యాఖ్యలు



శాసనసభ / హైదరాబాద్ : విభజించి పాలించే మనస్తత్వం బీజేపీదని.. అది ఓ మతతత్వ పార్టీ అని మంత్రి కొండా సురేఖ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ బీజేపీ అని విమర్శించారు. ప్రజల అవసరాల కోసం ప్రజల అభివృద్ధి కోసం బీజేపీ పార్టీ ఎప్పుడు పాటుపడలేదని ఆరోపించారు. బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ కులంపై ప్రశ్నిస్తున్నారని.ఆ పార్టీ నాయకులు కుల గణన ఫామ్ తీసుకుని రాహుల్ గాంధి ఇంటికి వెళ్తే.. రాహుల్ గాంధీ కులం ఏంటో అడిగితే ఆయనే చెబుతారన్నారు. గత పది సంవత్సరాలలో ప్రజలకు సమస్య చెప్పుకునే వేదిక కూడా ఉండేది కాదని మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పరిపాలన అందిస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రగతి భవన్ గోడలు బద్దలు కొడతామని హామీ ఇచ్చామని.. ప్రగతి ఉన్నచోట ప్రజాపాలన కొనసాగుతోందని చెప్పారు.కొత్త పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ వచ్చాక గాంధీ భవన్లో కార్యకర్తల కోసం, ప్రజల కోసం మంత్రుల ముఖాముఖి ఏర్పాటు చేయాలని కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. గాంధీభవన్లో మంత్రితో ముఖాముఖి మంచి సంప్రదాయం ఇది ఎప్పటికీ కొనసాగుతుందన్నారు. కుల గణన అంశంలో ప్రజల్లో సైతం మంచి స్పందన వచ్చిందని.. ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. కుల గణన బ్రిటిష్ కాలంలో జరిగిందని.. ఇప్పుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు ఇప్పుడు సర్వే చేపడుతున్నామని స్పష్టం చేశారు. విశ్వంలో ఎక్కడా లేని విధంగా మన దగ్గరే కుల వివక్ష ఉందని రాహుల్ మాట్లాడారన్నారు. సామాజిక న్యాయం జరగడంలో తెలంగాణ రోల్ మోడల్ గా ఉండాలని తెలిపారు. 25 రోజుల లోపల కుల గణన సంపూర్ణంగా పూర్తి అవుతుందని.. ప్రతి ఇంటిలో ఏ కులం వారు ఎంత ఉన్నారో 56 ప్రశ్నలతో రిపోర్ట్ సిద్ధం చేస్తున్నామన్నారు. కుల గణన పూర్తయిన తర్వాత వాటి రిపోర్టు ఆధారంగా ఏ విధంగా సామాజిక న్యాయం చేయాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతివాళ్ళ కలలో కనిపిస్తున్నాయి కావచ్చు అందుకే వాటి గురించి మాట్లాడుతున్నారని ఆరోపించారు.

## బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ



శాసనసభ / హైదరాబాద్: గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్లో పెట్టకపోవడం వెనుక లోగుట్టు ఏమిటో చెప్పాలని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్... ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. కోర్టుల పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.రేవంత్ రెడ్డి కేబినెట్లో ఎంతమంది బీసీలు ఉన్నారని నిలదీశారు.రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కులగణన చేపడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి కులగణనపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎక్కడకు రమ్మన్నా తాము సిద్ధమే అన్నారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
గురువారం 07 నవంబర్ - 2024

## తండ్రి కోసం కొడుకు పడే ఆరాటం ఈ సినిమాలో మీకు కనిపిస్తుంది : హీరో చేతన్ కృష్ణ




"ధూం ధాం" మూవీ ఫ్యామిలీతో చూడదగ్గ ఎంటర్ టైనర్ అని మూవీ హీరో చేతన్ కృష్ణ చెప్పుకొచ్చారు. ఆయన హీరోగా, హెబ్బా పటేల్ హీరోయిన్ గా చేస్తున్న మూవీ ధూం ధాం.సాయి కిషోర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ మీద ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన టీజర్లు, ట్రైలర్ లకు మంచి టాక్ వచ్చిందని మూవీ టీమ్ చెబుతోంది. ఈ నెల 8న రిలీజ్ అవుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్లు జరుగుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో హీరో చేతన్ కృష్ణ మూవీ విశేషాలను పంచుకున్నారు.ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీలో చేయాలని ఎప్పటి నుంచో అనుకున్నాను. అది ఈ మూవీతో తీరిపోయింది. ఇప్పటికే నేను నటించిన ఫస్ట్ ర్యాంక్ రాజు, బీచ్ రోడ్ చేతన్, రోజులు మారాయి, గల్ఫ్ మూవీస్ నాకు నటుడిగా గుర్తింపు తెచ్చాయి. మంచి ఓపెనింగ్స్ కూడా ఇందులో కొన్నింటికి వచ్చాయి. సాయికిషోర్ చెప్పిన కథ నాకు ఎంతగానో నచ్చింది. అందుకే వెంటనే మూవీకి ఒప్పుకున్నాను. ఒక తండ్రి కోసం కొడుకు పడే ఆరాటం ఈ సినిమాలో మీకు కనిపిస్తుంది. ఇందులో హీరో క్యారెక్టర్ చాలా బాధ్యతతో కూడినట్టు ఉంటుంది.తన వల్ల ఒక అమ్మాయి లైఫ్ లో వచ్చిన ప్రాబ్లమ్ ను అతనే ఎలా సాల్వ్ చేస్తాడనేది మూవీ స్టోరీ. దాన్ని తెరమీద చూస్తేనే మీకు బాగా క్లియర్ గా అర్థం అవుతుంది. సెకండాఫ్ మొత్తం నవ్వుతూనే ఉంటారు.అంత బాగా వచ్చింది.ఇందులో వెన్నెల కిషోర్, సాయి కుమార్ లాంటి వారు కామెడీని బాగా పండించారు. వైజాగ్ లో ప్రీమియర్ వేసినప్పుడు కూడా థియేటర్ లో నవ్వులు విరిసాయి. అందుకే మూవీ హిట్ అవుతుందనే నమ్మకం నాకు ఉంది. పైగా మైత్రీ మూవీ మేకర్స్ వారు రిలీజ్ చేయడం మాకు కలిసొచ్చే అంశం అంటూ తెలిపారు చేతన్.

## రేపే 'సిటాడెల్: హనీ బన్నీ' డిజిటల్ అరంగేట్రం




అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వెబ్ సిరీస్ సిటాడెల్: హనీ బన్నీ సిరీస్ నవంబర్ 7,2024న గ్రాండ్ ప్రీమియర్ కోసం షెడ్యూల్ చేయబడింది.ప్రశంసలు పొందిన ద్వయం రాజ్ అండ్ DK చేత సృష్టించబడిన ఈ ధారావాహికలో వరుణ్ ధావన్ మరియు సమంతా రూత్ ప్రభు ప్రధాన పాత్రలు పోషించారు. రాజ్ మరియు డికెతో పాటు సీతా ఆర్. మీనన్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ తెలుగులో కూడా అమెజాన్ ప్రైమ్లో అందుబాటులోకి రానుంది. ఈ చిత్రంలో నటి ఏజెంట్ హనీగా నటిస్తుంది. ఈ సిరీస్ లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందార్ వంటి ప్రముఖులు కీలక పాత్రలలో నటిస్తున్నారు. D2R ఫిల్మ్స్, అమెజాన్ MGM స్టూడియోస్, ది రస్సో బ్రదర్స్ GBO, మరియు రాజ్ మరియు DK ద్వారా నిర్మించిన ఈ సిరీస్ సంచలనం అవుతుందని భావిస్తున్నారు. ఈ ధారావాహికకి అమన్ పంత్ ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్ను అందిస్తున్నారు.

## లక్కీ భాస్కర్' మొదటి వారం వరల్డ్ వైడ్ వసూళ్లు..అన్ని ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ అయ్యింది..కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం!




దుల్కర్ సల్మాన్ హీరో గా నటించిన లేటెస్ట్ చిత్రం 'లక్కీ భాస్కర్' ఇటీవలే భారీ అంచనాల నడుమ విడుదలై మొదటి ఆట నుండే పాజిటివ్ టాక్ ని తెచ్చుకొని బాక్స్ ఆఫీస్ వద్ద స్టడీ కలెక్షన్స్ తో ముందుకు దూసుకుపోతున్న సంగతి అందరికీ తెలిసిందే.మొదటి వీకెండ్ తర్వాత మాస్ సెంటర్స్ లో అనుకున్న స్థాయిలో వసూళ్లు రావడం లేదు కానీ, సెంటర్స్ లో మాత్రం ఈ చిత్రం స్టడీ కలెక్షన్స్ తో దంచికొడుతుంది. 5 రోజుల వరకు తెలుగు రాష్ట్రాల్లో నాన్ స్టాప్ గా కోటి రూపాయలకు పైగా షేర్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, ఆరవ రోజు నుండి కోటి రూపాయిల లోపే షేర్ వసూళ్లను దక్కించుకుంటుంది. 6వ రోజు 82 లక్షల రూపాయిల షేర్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమాకి, 7వ రోజు 60 లక్షల రూపాయిల షేర్ వసూళ్లు మాత్రమే వచ్చాయి. ఓవరాల్ గా రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి ఈ సినిమా 14 కోట్ల 20 లక్షల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి.రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి 15 కోట్ల రూపాయిల ప్రీ రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ ని జరుపుకున్న ఈ చిత్రం బ్రేక్ ఈవెన్ కోసం మరో 80 లక్షల రూపాయిలు రాబట్టాల్సి ఉంటుంది. కేవలం తెలుగు రాష్ట్రాల్లో తప్ప ఈ చిత్రం అన్ని ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ మార్కుని దాటేసింది. వరల్డ్ వైడ్ గా 28 కోట్ల రూపాయిల ప్రీ రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ ని జరుపుకున్న ఈ సినిమాకి మొదటి వారం లో 30 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి. గ్రాస్ వసూళ్లను ఒక్కసారి పరిశీలిస్తే 61 కోట్ల రూపాయిలు వచ్చినట్టు తెలుస్తుంది. దుల్కర్ నటించిన 'సీతారామం' చిత్రానికి తెలుగు లో ప్రపంచవ్యాప్తంగా 48 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు, 98 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లు వచ్చాయి. 'లక్కీ భాస్కర్' కి ప్రస్తుతానికి అయితే ఆ స్థాయి వసూళ్లు వచ్చే అవకాశం లేదని, 35 కోట్ల రూపాయిల షేర్ వద్ద థియేట్రికల్ రన్ ని ముగించుకుంటుందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇది ఇలా ఉండగా ప్రాంతాలవారీగా 'లక్కీ భాస్కర్' చిత్రానికి వచ్చిన గ్రాస్ వసూళ్లను ఒకసారి పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాల్లో 23 కోట్లు, కేరళలో 11 కోట్ల 30 లక్షలు, కర్ణాటక లో 3 కోట్ల 30 లక్షలు, తమిళనాడు లో 4 కోట్ల 75 లక్షలు, రెస్ట్ ఆఫ్ ఇండియా లో కోటి 20 లక్షలు, ఓవర్సీస్ లో 16 కోట్ల 20 లక్షలు, ఓవరాల్ గా ప్రపంచవ్యాప్తంగా 61 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు రిటర్న్ జీఎస్టీ తో కలిపి వచ్చినట్టు తెలుస్తుంది. ఇదే రకమైన స్టడీ కలెక్షన్స్ ని మైంటైన్ చేస్తే ఫుల్ రన్ లో 80 కోట్ల రూపాయిల మార్కుని అందుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు ట్రేడ్ పండితులు.

## బోర్డర్-గావస్కర్ ట్రోఫీ.. భారత్ ముందున్న అతిపెద్ద సవాలు అదే: రికీ పాంటింగ్



కివీస్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ అవమానకర రీతిలో 0-3తో కోల్పోయింది. న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం చవిచూసిన టీమ్ఇండియా ఇప్పుడు కీలక సమరానికి సిద్ధమవుతోంది.నవంబర్ 22 నుంచి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. త్వరలోనే భారత జట్టు ఆస్ట్రేలియాకు బయలుదేరనుంది. ఈ సిరీస్‌కు సీనియర్ పేసర్ మహ్మద్ షమి అందుబాటులో లేడు. అతడు ఇంకా గాయం నుంచి పూర్తిస్థాయిలో కోలుకోకపోవడంతో ఎంపిక చేయలేదు. పేస్ బౌలింగ్‌కు అనుకూలించే ఆస్ట్రేలియా పిచ్‌లపై షమి ఇంతకుముందు సిరీస్‌ల్లో మంచి ప్రభావం చూపించాడు. ఇప్పుడతను లేకపోవడం టీమ్ఇండియాకు గట్టిదెబ్బే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ బోర్డర్-గావస్కర్ ట్రోఫీ గురించి మాట్లాడాడు. సిరీస్‌ను ఆసీస్ 3-1తో కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. షమి ఆడకపోవడం ఆస్ట్రేలియాకు కలిసొస్తుందని పేర్కొన్నాడు."ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఒక మ్యాచ్ గెలుస్తుందని భావిస్తున్నాను. ఆస్ట్రేలియా కాస్త బలంగా కనిపిస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్‌ను 3-1తో గెలుస్తుందని అంచనా వేస్తున్నా. మునుపటితో పోలిస్తే ఆసీస్ విజయావకాశాలు పెరుగుతాయి. మహ్మద్ షమి లేకపోవడం భారత్ బౌలింగ్ బృందంలో భారీ లోటు కనిపిస్తోంది. షమి ఫిట్‌గా ఉంటాడా? లేదా అనే ఊహాగానాలు ఆగస్టు నుంచి ఇప్పటికీ వస్తున్నాయి. ఒక టెస్టు మ్యాచ్‌లో 20 వికెట్లు తీయడం అనేది భారత్‌కు అతిపెద్ద సవాలుగా భావిస్తున్నాను. ప్రస్తుతం ఉన్న భారత బ్యాటింగ్ బృందం బాగా ఆడుతుందని భావిస్తున్నా" అని పాంటింగ్ పేర్కొన్నాడు.

## విరాట్ కోహ్లీ..పదేళ్ల తర్వాత టాప్-20 నుంచి ఔట్



న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల్లో రెండు అర్ధ సెంచరీలు చేసిన రిషభ్ పంత్ మళ్లీ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి దూసుకొచ్చాడు.పంత్ ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానంలో నిలిచాడు. కివీస్‌తో సిరీస్‌లో విరాట్ కోహ్లీ కేవలం 93 పరుగులే చేసి తీవ్ర నిరాశపర్చాడు. అతడు ఎనిమిది స్థానాలు దిగజారి టాప్-20 ర్యాంకింగ్స్ నుంచి బయటికి వచ్చాడు. కోహ్లీ ప్రస్తుతం 22వ స్థానంలో ఉన్నాడు. 2014 డిసెంబరు తర్వాత విరాట్ టాప్-20 నుంచి కిందికి పడిపోవడం ఇదే తొలిసారి. రోహిత్ శర్మ రెండు స్థానాలు దిగజారి 26వ స్థానానికి పడిపోయాడు. యశస్వి జైస్వాల్ ఒక స్థానం కోల్పోయి నాలుగో ప్లేస్‌లో నిలిచాడు. న్యూజిలాండ్‌తో ముంబయి టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 90 పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్.. నాలుగు స్థానాలు మెరుగై 16వ స్థానానికి చేరుకున్నాడు. మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 82 రన్స్ చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఏడో స్థానంలో నిలిచాడు. జో రూట్, కేన్ విలియమ్సన్, హ్యారీ బ్రూక్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు.బౌలింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. రవీంద్ర జడేజా రెండు స్థానాలు మెరుగై ఆరో స్థానంలో నిలిచాడు. అశ్విన్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానానికి పడిపోయాడు. జస్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. వాషింగ్టన్ సుందర్ ఏడు స్థానాలు మెరుగై 46వ స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో కగిసో రబాడ, హేజిల్‌వుడ్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ 12 స్థానాలు జంప్ చేసి 22వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో పెద్దగా మార్పులు లేవు. ఈ విభాగంలో రవీంద్ర జడేజా టాప్‌లో కొనసాగుతున్నాడు.



## టార్గెట్ 66 కోట్లు..కానీ 7 రోజుల్లో 'అమరన్' రాబట్టిన వసూళ్లు ఎంతో తెలుసా..? కుంభస్థలం బద్దలు కొట్టడం అంటే ఇదే!





రీసెంట్ గా విడుదలైన 'అమరన్' అనే తమిళ చిత్రం అందుకు ఉదాహరణ. మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత చరిత్ర ని ఆధారంగా తీసుకొని, ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మించిన ఈ సినిమా కి మొదటి రోజు నుండే కళ్ళు చెదిరే వసూళ్లు బాక్స్ ఆఫీస్ వద్ద నమోదు అవుతున్నాయి. కేవలం తమిళనాడు లో మాత్రమే కాదు, తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ చిత్రం డబుల్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిల్చింది. వరుసగా వారం రోజులు తెలుగు రాష్ట్రాల్లో కోటి రూపాయలకు తగ్గకుండా షేర్ వసూళ్లు సాధించిన ఈ చిత్రానికి మొదటి వారం లో 12 కోట్ల 75 లక్షల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి.అదే విధంగా మిగిలిన ప్రాంతాల్లో, ముఖ్యంగా తమిళనాడులో ఈ చిత్రానికి మొదటి వారం ఎంత వసూళ్లు వచ్చాయో ఒకసారి చూద్దాం. తమిళనాడు ప్రాంతంలో మొదటి వారం 87 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, కర్ణాటక లో 10 కోట్ల రూపాయిలు, కేరళలో 6 కోట్ల రూపాయిలు, రెస్ట్ ఆఫ్ ఇండియా లో కోటి 40 లక్షల రూపాయిలు, ఓవర్సీస్ లో 53 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఓవరాల్ గా ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా 180 కోట్ల రూపాయిల గ్రాస్, 88 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి.

## తన కొత్త చిత్రానికి సంతకం చేసిన లావణ్య త్రిపాఠి

తెలుగు చిత్రసీమలో అత్యంత ప్రతిభావంతులైన నటీమణులలో లావణ్య త్రిపాఠి ఒకరు. అయితే వరుణ్ తేజ్తో పెళ్లయినప్పటి నుంచి లావణ్య తన ప్రాజెక్టను ఎంపిక చేసుకోవడంలో చాలా సెలెక్టివ్గా మారింది.ఆమె చివరిగా మిస్ పర్ఫెక్ట్ అనే వెబ్ సిరీస్లో కనిపించింది మరియు ఆమె నటనకు మంచి ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు లావణ్య కొత్త చిత్రానికి సంతకం చేసిందని సమాచారం. ఈ ప్రశ్నార్థకమైన చిత్రానికి సతీ లీలావతి అని పేరు పెట్టారు మరియు ఇది రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా అని సమాచారం. గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మరియు మేకర్స్ త్వరలో విషయాలు అధికారికంగా తెలియజేయనున్నారు. సతీ లీలావతి రిలేషన్షిప్లో భార్యాభర్తల సమస్యలపై దృష్టి పెడుతుందని కూడా వార్తలు చెవస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ కి సంబందించిన మరిన్ని వివరాలని మూవీ మేకర్స్ త్వరలో వెల్లడి చేయనున్నారు.

## ఖెలిఫ్ లింగ వివాదం.. ఆయన క్షమాపణ చెప్పాల్సిందే : ఐబీఏ అధ్యక్షుడు



పారిస్ ఒలింపిక్స్ స్వర్ణ విజేత ఇమేన్ ఖెలిఫ్ స్త్రీ కాదు, పురుషుడు అని ఇటీవల లీకైన వైద్య నివేదిక ద్వారా వెల్లడయింది.దీంతో ఆమె మహిళల విభాగంలో పోటీపడటంపై మరోసారి చర్చ మొదలైంది. ఓ ఫ్రెంచ్ పాత్రికేయుడు ఖెలిఫ్ వైద్య నివేదికను బయటపెట్టాడు. ఈవిషయంపై అంతర్జాతీయ బాక్సింగ్ సంస్థ అధ్యక్షుడు ఉమర్ క్రెమ్లెవ్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అన్ని క్రీడా నిబంధనలను ఉల్లంఘించి, మహిళపై పురుషుడిని నిలబెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనికి బాధ్యత వహిస్తూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బాచ్ మోకాలిపై కూర్చొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ వేదికలపై క్రీడకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐబీఏ పోరాడుతుంటుంది. ఆమె లింగం విషయంలో ఉన్న అనుమానాల వల్ల మహిళల విభాగంలో పోటీపడకుండా అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం 2023లో ఖెలిఫ్‌పై నిషేధం విధించింది. కానీ ఒలింపిక్స్‌లో పోటీపడేందుకు ఐఓసీ ఆమెకు అనుమతి ఇచ్చింది. అది ఇచ్చిన నివేదికల ఆధారంగా ఐబీఏ సైతం మద్దతిచ్చినట్లు సమాచారం. కాగా తాజాగా ఆమెకు సంబంధించిన మెడికల్ రిపోర్ట్ బహిర్గతం అవడంతో ఐబీఏ అధ్యక్షుడు ఉమర్ క్రెమ్లెవ్ ఒలింపిక్ కమిటీపై మండిపడ్డారు."ఇప్పటికే ఈ వార్త అందరికీ తెలుసు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అన్ని క్రీడా నిబంధనలను ఉల్లంఘించి, మహిళపై పురుషుడిని నిలబెట్టింది. ఇమేన్ ఖెలిఫ్ పురుషుడేనని పరీక్షలు మళ్లీ నిర్ధరించాయి. కాబట్టి థామస్ బాచ్, అతడి బృందం ప్రపంచ బాక్సింగ్ సంఘానికి, అమ్మాయిలకు మోకరిల్లి క్షమాపణ చెప్పాలని నేను వారిని డిమాండ్ చేస్తున్నాను" అని ఉమర్ క్రెమ్లెవ్ అన్నారు.ఇమేన్ ఖెలిఫ్ పురుషుడేనని తాజాగా వైద్య నివేదిక లీక్ అవడంతో క్రీడా ప్రపంచంలో పెద్ద వివాదమే చెలరేగింది. ఆ బాక్సర్‌ను పరీక్షించిన ఫ్రెంచ్, అల్జీరియా వైద్యులు 2023లో ఈ నివేదికను రూపొందించారు. ఆ నివేదిక ప్రకారం.. ఖెలిఫ్ జననాంగాలు సరిగా అభివృద్ధి చెందలేదు. తనకు వృషణాలు ఉన్నాయి. కాకపోతే అవి బయటికి రాకుండా లోపలే ఉండిపోయాయి. ఖెలిఫ్ ఎక్స్‌వై క్రోమోజోములు కలిగిఉంది. ఆమెకు గర్భాశయం లేదని, చాలా చిన్న పురుషాంగం కూడా ఉందని నివేదిక వెల్లడించింది.




తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| గురువారం 07 నవంబర్ - 2024 || పేజీలు : 4

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తనిఖీలు - జిల్లా కలెక్టర్





**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్) :** సమగ్ర కుటుంబ సర్వే ను తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.కుటుంబాలు,వంటలు వేరుగా వున్నప్పుడు మాత్రమే రెండు కుటుంబాల కింద పరిగణించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో సర్వే వివరాలు తప్పుగా నమోదు చేయవద్దని, పూర్తి జాగ్రత్తగా ఆలోచించి వివరాలు నింపాలని అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు మండలం, గూడాపూరు గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ మరియు కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను తనిఖీ చేశారు .రెండు కుటుంబాలను రాయించినంత మాత్రాన ఎక్కువ పథకాలు వస్తాయని అనుకోవద్దని,ఈ సర్వే కేవలం సమాచారం కోసం మాత్రమేనని తెలిపారు. ఒక కిచెన్ ఉంటే ఒకటే కుటుంబం కింద తీసుకోవాలని, కుటుంబాలు వేరు వెపుగా ఉంటే వాటిని మాత్రమే వేరువేరు కుటుంబం కింద తీసుకోవాలని సూచించారు .ఒకవేళ ఎవరైనా కుటుంబం గుడిసెలో నివసిస్తున్నట్లయితే వారిని ప్రత్యేక కుటుంబం కింద పరిగణించాలని చెప్పారు. ప్రభుత్వం నియమించిన, గుర్తింపు కార్డులు ఉన్న, ప్రభుత్వ టీచర్లు మాత్రమే గుర్తింపు కార్డులు ధరించి సర్వేకు వస్తారని, వారికి మాత్రమే వివరాలు తెలియజేయాలని ఆమె ప్రజలకు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ఇండ్ల జాబితా తయారీలో పాటించిన అంశాలు, పూరించిన ఖాళీలు , ఎన్యుమరేషన్ బ్లాక్ కోడ్ ,మండలం సంఖ్య ,తదితర వివరాలు అన్నింటిని పరిశీలించారు. మునుగోడు తహసిల్దార్ నరేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

# మునుగోడు లోని వ్యవసాయ మార్కెట్ యార్డు తో పాటు సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీలు-జిల్లా కలెక్టర్





**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.బుధవారం ఆమె మునుగోడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలను సరిగా నిర్వహించకుంటే కమిషన్ కట్ చేయడం జరుగుతుందని ఆమె కొనుగోలు కేంద్రం నిర్వాహకులను హెచ్చరించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన అనంతరం 17% తేమ ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఒకవేళ తేమశాతం ఎక్కువుంటే అక్కడే ఆరబెట్టాలని, వర్షం వచ్చేలా ఉంటే పక్కనే ఉన్న గోదాంకు ధాన్యాన్ని తరలించాలని సూచించారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ముఖ్యంగా తేమ ఎక్కువగా లేకుండా తాలు, మట్టి పెల్లలు లేకుండా తీసుకురావాలని తెలిపారు. అనంతరం మునుగోడు లోనే ఉన్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఒక్క శాతం తేమ ఎక్కువున్నా సిసిఐ వారు పత్తిని కొనుగోలు చేయడం లేదని,కొనుగోలు కేంద్రంలోనే ఉంటే వర్షానికి పత్తి తడిసిపోతున్నదని, క్వింటాలకు 6000 రూపాయల చొప్పున ఖర్చు అవుతున్నదని, కిలోకు 16 రూపాయల చొప్పున కూలీ చెల్లిస్తున్నామని, అందువలన సరాసరి తేమని పరిగణనలోకి తీసుకొని పత్తిని కొనుగోలు చేయాలని పత్తి రైతులు జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు .పత్తి తేమ శాతం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని,వారి నిబంధనలను తప్పకుండా పాటించవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ పత్తిని ఎప్పుడు తీసుకువచ్చారని, కొనుగోలు కేంద్రానికి తెచ్చినప్పుడు తేమ శాతం ఎంత ఉందని? ఇప్పుడు ఎంత ఉందని ప్రశ్నించారు.అనంతరం సీసీఐ ప్రతినిధులతో మాట్లాడుతూ సరైన విధంగా తేమ వచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసిల్దార్ నరేందర్,సిసిఐ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును సాదరంగా ఆహ్వానించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య
- అన్ని వర్గాల ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలి.





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ నవంబర్ 6 :** బడుగు బలహీనవర్గాల వారికి మేలు జరిగేందుకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టినదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం రంగారెడ్డి జిల్లా శంకరపల్లి పట్టణంలోని తొమ్మిదో వార్డులో రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దు-ద్దీళ్ళ శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకునే విధంగా ఒక ఆలోచన దృక్పథంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుని సర్వేను ప్రారంభించిందని అన్నారు. ఈ సర్వే పై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఎవరి రేషన్ కార్డులు తీయరని, ఇంకా వారి స్థితిగతుల వివరాలు సేకరించి అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ మినహా 5344 మంది ఎన్యూమినేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కో ఎన్యూమినేటర్‌కి 150 గృహాలను కేటాయించామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా మెరుగుపరచడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అందరు ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని మంత్రి కోరారు.ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని అన్నారు. ఒక్కో ఎన్యూమినేటర్‌కి 150 గృహాలను కేటాయించామన్నారు.



రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు,వారి యొక్క ఆదాయ వివరాలు,ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా, వారి యొక్క ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ ను అతికించాలని తెలిపారు.అనంతరము మంత్రి అక్కడ ఉన్న మూడు ఇండ్ల జాబితాను సేకరించి సమాచారం సేకరించినట్లు స్టిక్కర్ను అతికించారు.ఈ విలేకరుల సమావేశములో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, సి పి ఓ సౌమ్య, డిపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకలణ వేడుకలో పాల్గొన్న- చైర్ పర్సన్



**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి పేట గ్రామానికి చెందిన బోయపల్లి మల్లేష్ గౌడ్ హైదరాబాద్ వనస్థలిపురంలో నూతన గృహ ప్రవేశం తో పాటు కూతురు కుమారుని నూతన పట్టు వస్త్రాలంకలణ వేడుకలో పాల్గొన్ని చిన్నారులని ఆశీర్వదించిన చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న . ఈ కార్యక్రమంలో బోయపల్లి శేఖర్ గౌడ్, నకరికంటి రామలింగం గౌడ్, నేలపట్ల యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల కోసం కృషి బోసు పల్లి వీరేష్ కుమార్



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 06) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోసు పల్లి వీరేష్ కుమార్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ సంఘం చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పని చేశామని తెలిపారు. తెలంగాణ ప్రారంభించినటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల కోసం పనిచేసిన అనుభవం ఉన్న నాకు రాష్ట్ర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## చండూరు లో ఇంటింటి సర్వేను పరిశీలించిన: కలెక్టర్ త్రిపాటి



**చండూరు నవంబర్ 6 (శాసనసభ న్యూస్ ):** చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న కుల గణన సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ త్రిపాటి ఆకస్మికంగా పర్యటించారు ఈ సందర్భంగా ఏన్యుమా రేట్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆర్థిక విద్య రాజకీయ ఇంటింటి సర్వేను నిబద్ధతతో తప్పులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు సీడ్స్ వారి సంధ్య 9359 వరి రకంతో అధిక దిగుబడి



**దేవరకొండ నవంబర్ 06 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నేరడుగొమ్ము మండల కేంద్రములోని మెగవత్ తండ గ్రామానికి చెందిన మెగవత్.పులసింగ్ గారు సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి పంట పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వచ్చిన ఆర్ ఎం రాములు గారూ మాట్లాడుతు గత 50 సంవత్సరాలకు పైగా రైతులకు నాణ్యమైన మరియు ఆధునిక వరి వంగడాలు అందిస్తున్నారు అని అన్నారు.తద్వార ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి అన్నారు. అందులో భాగంగా వచ్చిన సంధ్య 9359 రకం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు, అగ్గి తెగులు, దోమకాటు ను సమర్ధవంతంగా తటుకుంటుంది అని అన్నారు.ప్రతీ కంకిలో అధిక గింజలు ఉండడంతో అధికంగా దిగుబడి వస్తుంది అన్నారు. వానాకాలం,యసంగి రెండు పంటలకు అనుకూలం.ఈ క్షేత్ర ప్రదర్శనకు వచ్చిన డీలర్స్ మరియు రైతులు సంధ్య వరి పంటను చూసి చాలా బాగుందన్నారు.వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేసారు.అలాగే నూజివీడు ప్రతినిధి రాము పాల్గోన్నారు .

# బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం

### -పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా
### - స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి : మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్





**దేవరకొండ నవంబర్ 06 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం పిఏపల్లి మండలం అంగడిపేట గేట్ వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు.పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు.బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు.పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు.దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.రుణమాఫీ డిసెంబర్ 9, 2024 వరకు చేస్తానని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసం నిరుద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యాంగా ఫలాలు దక్కకూడదా రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతాడు, రేవంత్ మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడు రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యాపు రావు, మునగాల అంజి రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, వంగాల కృష్ణ రెడ్డి, రమావత్ దామోదర్, మద సుధాకర్ గౌడ్,దేపవత్ నరేందర్, రవి కుమార్,రమావత్ రవి నాయక్,విష్ణువర్ధన్ రెడ్డి,కిషన్,చైత్యన,తదితరులు ఉన్నారు

# కులగణన, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### - ఇంటింటి సమగ్ర సర్వేకు ప్రజలందరూ అధికారులకు సహకరించాలి.
### - ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.







**మంచాల, శాసనసభ న్యూస్ ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 6 :** సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సమగ్ర ఇంటింటి సర్వేను బుధవారం నాడు మంచాల మండలంలో ఘనంగా ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నిర్వహించిన కుల గణన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నియోజికవర్గ అధికార బృందంతో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సామాజిక సర్వే భారతదేశానికే దిక్సూచి అవుతుందని,ప్రతి ఒక్కరు పాల్గొని సర్వేకి సహకరించాలన్నారు. త్వరలో పేద ప్రజలకు రేషన్ కార్డులు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రైతు బరోసా నిధులు, మంజూరు అవుతాయని మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు.మంచాల మండలంలో లోయపల్లి, బోడకొండ, మంచాల మండల కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,సన్నాలకు 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రేస్ ప్రభుత్వానిదే నన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసిందన్నారు.త్వరలో రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ అవుతుందన్నారు.అనంతరం ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర జాతరపై మంచాల మండల ఎండీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.దక్షిణ కాశిగా పేరుగాంచిన ఆరుట్ల బుగ్గ జాతరలో భక్తులకు ఎటువంటి ఆటంకాలు అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. జాతర జరిగే రోజులలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని, జాతరకి వచ్చే భక్తులతో సమన్వయంతో సదుపాయాలు కల్పించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమాలలో సంబంధిత అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, మార్కెట్, సింగల్ విండో చైర్మన్లు,వివిధ కుల సంఘాల నాయకులు, రైతులు,కాంగ్రేస్ పార్టీ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు కలెక్టర్ రేట్ ముందు రిలే దీక్ష

**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీ లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు. 2018 సంవత్సరం లో ఉద్యోగ, పారిశుద్ధ్య కార్మికుల పోరాట ఫలితంగా 2019 అక్టోబర్ లో గత రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నే.51ని విడుదల చేసి సిబ్బంది వేతనంను రూ.8,500/-లకు పెంచింది. వేతనాలు పెంచుతూనే గ్రామ పంచాయితీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగ్గిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విదానాన్ని ప్రవేశపెట్టింది. మల్టీపర్పస్ వర్కర్ గా మార్చిన తర్వాత ఎవరినైనా ఏ పనినైనా చేయాలని నిబంధన పెట్టి కార్మికుల పై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో ఇతర పనుల పై వారికి నైపుణ్యం లేక అన్ని జిల్లాల్లో ప్రమాదాలు కార్మికులు మ-రణిస్తున్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు. దీంతో



ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కు లేక రోడ్డున పడ్డాయి. ఇలా జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాలని నల్గొండ కలెక్టరేట్ ముందు కార్మికులు ఒక్క రోజు రిలే దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీర రెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్, సీఐటీయూ సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఇరిగి ఎల్లేష్, సర్వయ్య, చంద్రయ్య, లింగమ్మ, అరుణ, నర్సింహా, నవనీత, తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ల రాజిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కొంగరి లింగం

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 06) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మొగుళ్ల రాజిరెడ్డిని , ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నారాయణగూడ లో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన నాయకులు కొంగరి లింగం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ



పథకాలు అమలు అయ్యేలా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ఏఐసిసి రాహుల్ గాంధీ రాకతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి జరిగిందన్నారు. స్థానిక ఎన్నికల్లో సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ'

**తుర్కయంజాల్, నవంబర్ 06(శాసన సభ ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు 10వ వార్డు కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల శ్రమను గుర్తించాలన్నారు. పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజా ఆరోగ్య కోసం అహర్నిశలు పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ శివ, కామాటి కృష్ణ, వాటర్‌మెన్ సురేష్, ఎలక్ట్రిషన్ ప్రదీప్, ఎంకమ్మ, మల్లమ్మ, కలమ్మ



తదితరులు పాల్గొన్నారు. కార్మికుల శ్రమను గుర్తించాలన్నారు.

# బంగారిగడ్డ పత్తి మిల్లు ముందు రైతుల ధర్నా

**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్):** చండూర్ మండలం పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో మంజీత్ కాటన్ మిల్లు వద్ద బుధవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 20 రోజుల క్రితం అట్టహాసంగా ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, రైతులు పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా తేమ శాతం ఎక్కువగా ఉందంటూ కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం ఎక్కువగా



ఉన్న రేటును తగ్గించి కొనుగోలు చేయాలని కోరిన పట్టించుకోలేదని వాపోయారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ ప్రారంభం.

**తుర్కయంజాల్, నవంబర్0 6 (శాసనసభ ) :** కమ్మగూడలో డ్రైనేజీ సమస్య లేకుండా పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ కోసికే ఐలయ్య అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో రూ. కోటితో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మగూడ పరిధిలోని రాజ్ రంజిత్ ప్రైమ్ హెూమ్స్ కాలనీ, నవభారత్ కాలనీ, ప్రగతి నగర్ కాలనీ ఫేజ్-3, సాయి ప్రియ నగర్ కాలనీ, వెంకటేశ్వర నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ మధ్య ఉన్న ఎన్నో రోజులుగా మురుగు నీటి సమస్య ఉందన్నారు. ప్రధానంగా 22వ వార్డును అభివృద్ధిలో ముందజలో ఉంచడమే తమ లక్ష్యమని అన్నారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,



రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సహకారంతో ట్రంక్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ భిక్షపతి,ఎ.ఈ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, వెంకటేష్ యాదవ్,రాజు నాయక్, డా.రాగ్యా నాయక్, వివిధ కాలనీల అధ్యక్షులు పాల్గొన్నారు.

# హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం
- ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే వారిని వదిలిపెట్టేది లేదు
- ఎమ్మార్పీఎస్ నాయకులు మాతంగి కాశయ్య

**తెలంగాణ శాసనసభ న్యూస్ నెట్వర్క్ ఇంచార్జ్ నవంబర్ 06 :** దేవరకొండ నియోజకవర్గం పెద్ద అడిశర్లపల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామలో దళిత యువకుడ్ని హత్య చేసి ఆత్మహత్యగా రహస్యంగా మామిడి తోటలో చెట్టుకు వేలాదీసిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పి.ఏ.పల్లి మండలం పెద్దగుమ్మడం గ్రామానికి చెందిన మస్కా వెంకటయ్య 38 ను గుర్తుతెలియని దుండగులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మృతుని భార్య అనుమానితులపై గుడిపల్లి ఎస్ ఐ నరసింహ్మా కు ఫిర్యాదు చేశారు. అనుమానితులను పట్టుకరాక పోవడంతో మృతుని భార్య కుటుంబ సభ్యులు కలిసి హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ దళిత నాయకుడు మాతంగి కాశయ్య ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ రోడ్డుపై కుటుంబ సభ్యులతో పాటు మరి కొంతమంది దళిత నాయకులతో బేటాయించి ధర్నా నిర్వహించారు.ఆత్మహత్య చేసుకుంటే శరీరానికి గాయాలు ఎలా అయ్యాయని,హత్యకు





కారణమైన అనుమానితులను అరెస్టు చేసిన తర్వాతే పోస్టు మార్టానికి అంగీకరిస్తామని భార్య మంజుల రోడ్డుపై ధర్నా చేశారు. దీంతో దేవరకొండ పోలీసులు సానుకూలంగా స్పందించి అతనిని ఎవరుహత్య చేసినా ఎంతటి వారైనా సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె ఫిర్యాదు ఇవ్వడంతో హత్యకు గురైన మస్క వెంకటయ్య మృతదేహాన్ని వైద్య పరీక్షల కోసం నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ ధర్నాలో మృతుని భార్య మసక మంజుల, తండ్రి మసక చంద్రయ్య, తల్లి, సోదరుడు,గ్యార వెంకటయ్య, జిల్లా రాములు, బుర్ర ఎంకన్న, గ్యార నాగయ్య, కలిమల శ్రీను, కంబాలపల్లి చంద్రయ్య, చంద్ర, దోసపాటి వెంకన్న, మహిళలు, కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత..

**మర్రిగూడ , నవంబర్ 06(శాసన సభ ) :** నిరుపేదలు ఖరీదైన వైద్యం చేయించుకొని డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. యరగండ్ల పల్లి గ్రామానికి చెందిన ముద్దం పద్మమ్మకు రూ.54.000 వేలు,వల్లముల నర్సమ్మా కు రూ.20.000 వేలచెక్కులను పంపిణి చేశారు.చెక్కుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకులవరం అశోక్ రెడ్డి.మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,ఎం. డి ఇబ్రాయిమ్,పులిమామిడి నరసింహారెడ్డి ఏడుదోడ్ల కృష్ణ రెడ్డి,వనపర్తి యాదయ్య,మామిడి అంజయ్య సీత వెంకటయ్య,ఆకారపు శీను,కుక్కడపు



ముత్యాలు, కాకులవరం పృద్విక్ రెడ్డి, బొమ్మిడి సుదర్శన్ ,నక్కరగోని కొండల్, కుక్కడుపు అంజయ్య, ముద్దం వెంకటయ్య ,గోడ్డేటి వెంకటయ్య ,మైలారం అంజయ్య ,గజ్జి యాదయ్య, సిలివేరి యాదయ్య, పొలగోని అబ్బయ్యా ,పోలగొని యాదయ్య ,ఏర్కలి రాములు, నక్కరగోని స్వామి, తోడేటి నాగరాజు, రాముని సంతోష్, పొలాగోని శేఖర్ ,సురగొని శ్రీను, వల్లముల శ్రీశైలం, బచ్చనగోని లింగం,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యాజమానుల దినోత్సవం వేడుకలు

## చండూర్ మున్సిపాలిటీ ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు - నల్ల సత్యనారాయణ గౌడ్





**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచంలో ఉన్న ఏడు ఖండాలలో అంటార్కిటిక ఖండం తప్ప మిగిలిన ఆరు ఖండాలలో పంటలు పండించి ప్రపంచాన్ని పోషించడంలో కీలకపాత్ర పోషించుచున్న ట్రాక్టర్ల పాత్ర చాలా కీలకమని, ట్రాక్టర్ యజమానిగా రైతుకు సేవలందించి తమ యొక్క కష్టాలను గుర్తించి ప్రపంచ దేశాలలో మాకంటూ ఒక రోజు గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని గుర్తు చేసుకుంటూ, ది చండూర్ మున్సిపాలిటీ అసోసియేషన్ నుండి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపోలు వెంకటేశం, పెద్ద గోని మల్లేష్ ,సద్దల ఆంజనేయులు, మారగోని హనుమంతు, బొల్లె పల్లి రమేష్, సల్కునూరి యాదయ్య, చెదురువెల్లి శ్రీను, మారగొని లింగస్వామి, గండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## కుల గణన సర్వే ప్రారంభం : ఎంపీడీవో నరేందర్ రెడ్డి











**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 06) :** ప్రభుత్వం ఆదేశాల మేరకు యాచారం మండలంలో కుల గణన సర్వే బుధవారం ప్రారంభించారు. యాచారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. చింతపట్ల , గునుగల్, గడ్డ మల్లయ్య గూడ, నల్లవెల్లిలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సెక్రటరీలు రవికుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతుల్ల , అయ్యవారు గూడెం,మాల్ ఎంపీ ఓ శ్రీలత, సెక్రటరీ సునీల్ , రాజు యాచారంలో సూపర్డెంట్ శైలజ, సెక్రటరీ తిరుపతయ్య, తమ్మలోని గూడెంలో స్పెషల్ ఆఫీసర్ మంజులాదేవి, సెక్రటరీ అశోక్, పలు గ్రామాలలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య ఉపాధి కుల సర్వేలో భాగంగా ఇండ్ల జాబితా తయారు చేయుట కొరకు సర్వే ప్రారంభించినట్లు పై అధికారులు తెలిపారు. సుమారు నాలుగు రోజుల వరకు కుటుంబ జాబితాల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరూ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, కారో బార్లు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## మాజీ సర్పంచ్ పడకంటి శేఖర్ గౌడ్

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్





**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 06) :** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ సర్పంచ్ పడకంటి శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలో మాల్ గ్రామపంచాయతీలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో 28 ఎల్ఈడి బల్బులు మంజూరు చేశారు. ఇట్టి బల్బులను సిబ్బంది సహకారంతో గ్రామపంచాయతీ లో లైట్లు వేయడం జరిగింది. మాల్ మార్కెట్, ఎల్ఈడి లైట్లతో గ్రామంలో ఏ వీధిలో చూసిన వెలుగు తో గ్రామ ప్రజలు ఆకర్షణగా నిలిచాయని కాంగ్రెస్ పార్టీ నేతలు కొనియాడారు. ఇలాంటి అభివృద్ధి పనులకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జాంగిర్, గుండ్లపల్లి మురళి, సోషల్ మీడియా వర్కర్ మాస బాలరాజ్, గొల్లపల్లి భాస్కర్, మహమ్మద్ సిరాజ్, మెట్టు బుచ్చయ్య, రాజు, మచ్చ ఐలయ్య, గిరి ముత్యాలు, రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

## శ్రీ ఇందు కళాశాలలో స్పోర్ట్స్ మీట్ 20 24

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి







**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 06):.** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో శ్రీ ఇందు కళాశాలలో ఇంటర్ స్థాయికృష్ణ 2024 స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఇందు కళాశాల సెక్రటరీ అనూప్ చక్రవర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, యాదగిరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సెక్రటరీ అనూప్ చక్రవర్తి మాట్లాడుతూ.. కళాశాలలో ఇంటర్ స్థాయి విద్యార్థిని, విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, త్రో బల్ నిర్వహిస్తున్నామని చెప్పారు. బుధవారం ప్రారంభించామని తెలిపారు. విద్యార్థుల చదువులతో పాటు క్రీడలను కూడా మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులంద రూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, సత్యనారాయణ, యాదగిరిరావు నరసింహ తదితరులు పాల్గొన్నారు,

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి పేట గ్రామంలో 4 వార్డు, 5 వార్డు లో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మే-రకు సర్వే 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఒక్క ఇంట్లో ఎన్ని కుటుంబాలు వున్నాయని గుర్తించి డోర్ టు డోర్ స్టిక్కర్లు అత్తికించి వెళ్తారు. అనంతరం 9వ తేదీ నుంచి 30 తేదీ వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వయించడం జరుగుతుంది. ఈ సర్వే ప్రధాన వివరాలు కుటుంబ సభ్యుల పేర్లు, మతం, కులం, వయస్సు, మాతృ భాష, మొబైల్ నెంబర్, రేషన్ కార్డు నెంబరు,విద్య, ఉద్యోగం, వృత్తి, ఆదాయం, భూములు, ఇల్లు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న లోన్ల గురించి ఇన్ఫర్మేషన్, మొదలైనవి అడుగుతారు. ఎలాంటి ఫోటోలు, డాక్యుమెంట్లు తీసుకోరు. ఈ సర్వే సమయం లో ఇంటి యజమాని ఒక్కరు వుంటే సరిపోతుంది.

# చొల్లెడు లో సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చండూర్ నవంబర్ 6 (శాసనసభ న్యూస్) :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మునుగోడు మండలం పరిధిలో చొల్లెడు గ్రామానికి చెందిన చిలువేరు విజయ కి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీ.ఎం. రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు అయిన రూపాయలు 20,000/- చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, జనిగల సైదులు, చిలుముల రుద్రయ్య ,కదిరే లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.